


సూర్యుడు అస్తమిస్తున్నాడు.

గాలి విపరీతంగా వీస్తున్నది.

ఒక పక్కనుంచి మేఘాలు కమ్ముకు వస్తున్నాయి.

త్వరత్వరగా అడుగులు వేసుకుంటూ వస్తున్నాడు కోటిగాడు.

వాడికి ఆ రోజు కూలీ ఒక రూపాయి ఎక్కువే దొరికింది. అదే వాడి ఉత్సాహం, ఆనందం.

దారిలో ఒక పది పైసలు పెట్టి మల్లెపూల దండ కొన్నాడు. పిచ్చమ్మకి మల్లెపూలంటే మహా ఇష్టం. కానీ, ఎప్పుడూ మల్లెపూలు కొనే ఆర్థిక స్తోమతు ఏదీ?

వేగంగా అడుగులు వేస్తున్నాడు.

చెమట పట్టిన శరీరానికి చల్లటి గాలి తగులుతుంటే ప్రాణం లేచి వచ్చినట్టు ఉంది.

పన్నెండేళ్ళ వయసు గల అతని కూతురు పిచ్చమ్మ కూడా పదిహేను రోజుల క్రితందాకా పని చేస్తూనే ఉన్నది.

స్కూలు పంతులు ఉద్యోగం చేస్తున్న కృష్ణమూర్తి బ్రహ్మచారి. అతని గది రోజుకు రెండు పూటలా శుభ్రంచేసి, కూజాలో మంచినీళ్ళు పెట్టడం పిచ్చమ్మ పని. అతను నెలకు ఆమెకు ఇచ్చేది అయిదు రూపాయలు.

పిచ్చమ్మకూ, కోటిగాడికీ కృష్ణమూర్తి మాస్టారు ఇచ్చే అయిదు రూపాయల కన్నా ఆయన మంచితనం, పిచ్చమ్మకు ఆయన అందించే ఆప్యాయత, ఆదరణ అంటే ఇష్టం.

కృష్ణమూర్తి పదిహేను రోజుల క్రితం వాళ్ళ ఊరినుంచి అతని తల్లికి ఆరోగ్యం సరిగ్గా లేదని వచ్చిన టెలిగ్రామ్ అందుకుని హడావిడిగా వెళ్ళిపోయాడు.

కారు మేఘాలు బాగా కమ్ముకుపోయాయి. పెద్ద పెద్ద ఉరుములు, మెరుపులు కూడా వస్తున్నాయి.

కోటిగాడు వేగంగా నడుస్తున్నాడు.

అతను కూలిపని చేసిన రోజు మూడు నాలుగు రూపాయలు సంపాదిస్తాడు. రెక్కాడని రోజు డొక్కాడదు. అతని భార్య పిచ్చమ్మను కనగానే కోటిగాడినీ, పిచ్చమ్మనూ వాళ్ళ ఖర్మానికి వదిలేసి, తను ఈ లోకంనుంచే శాశ్వతంగా సెలవు తీసుకుంది. అప్పటినించీ కోటిగాడే నానా అవస్థలూ పడి పిచ్చమ్మను పెంచుకొస్తున్నాడు.

టపటపా చినుకులు పడటం ప్రారంభించాయి.

కోటిగాడు పరుగెత్తుకుంటూ ఇల్లు చేరాడు.

ఆ కాస్త వర్షానికే బాగా తడిసిపోయాడు.

తడిసిన జుట్టును సర్దుకుంటూ గుడిసె తలుపు తోశాడు.

"పిచ్చమ్మా!" అన్నాడు ప్రేమగా.

గుడిసెలో లాంతరు ఇంకా వెలిగించలేదేమో — చీకటిగా ఉంది.

రోజూ తనకోసం గుడిసె ముందరే నించుని ఉండే పిచ్చమ్మ, ఆ రోజు ఎక్కడికి వెళ్ళిందా అనుకున్నాడు.

జేబు తడివి అగ్గిపెట్టె తీసి, చూరుకు వేళ్ళాడగట్టిన లాంతరు వెలిగించాడు.

చుట్టూ చూశాడు.

గుడ్డిగా వెలుగుతున్న లాంతరు గాలికి అటూ ఇటూ ఊగుతున్నది.

ఆ గుడ్డి వెలుతురులోనే, ఒకమూలగా ఉన్న కుక్కి మంచం మీద పడుకుని ఉన్న పిచ్చమ్మను చూశాడు.

గబగబా మంచం దగ్గరకు వె

పిచ్చమ్మ నుదురు మీద చేయి వేసి, "పిచ్చమ్మా" అని నెమ్మదిగా పిలిచాడు, ఆప్యాయత నిండిన కంఠంతో.

ఆమె శరీరం కాలిపోతున్నది.

అతని పిలుపులోని తీయదనానికీ, అతని చేతిలోని చల్లదనానికీ ఆమె ఓపిక తెచ్చుకుని, నీరసంగా కళ్ళు తెరిచింది.

"ఏటి, పిచ్చమ్మా, జొరం వచ్చిందా?" మెల్లిగా అడిగాడు కోటిగాడు.

పిచ్చమ్మ నీరసంగా తల ఊపింది. నెమ్మదిగా అన్నది: "పొద్దు పేల నుంచీ ఇట్టాగే ఉండాదయ్యా. అదే పోద్దిలే అని గంజి కాసుకు తాగినా. జొరం తగ్గనేదు సరికదా పెరిగినాది!"

కోటిగాడు పిచ్చమ్మ అలా చెప్పగానే విలవిలలాడిపోయాడు.

తన సర్వస్వం అయిన పిచ్చమ్మకి జ్వరం అంటే వాడికి వచ్చిన దానికన్న ఎక్కువ బాధపడిపోయాడు.

ఆమె జుట్టు ప్రేమగా నిమిరాడు.

"పోద్దిలే, పిచ్చమ్మా, తగ్గిపోద్దిలే. డాకోటేరు బాబు దగ్గర మంచి మందు ఉండాది. ఆ మందేసుకోగానే తగ్గిపోద్ది."

పిచ్చమ్మ ఒకసారి కోటిగాణ్ణి చూసి కళ్ళు మూసుకుంది.

కోటిగాడు పక్కనే ఉన్న పాతచీరను పిచ్చమ్మకు కప్పాడు. గబగబా బయటకు వచ్చాడు.

వాన ఇంకా పడుతూనే ఉంది.

ఇంకా పెద్దదయే సూచనలేకానీ, తగ్గేట్టు లేదు.

భుజంమీద తువ్వాలు నెత్తిన వేసుకుని చకచకా నడవటం ప్రారంభించాడు.

పిచ్చమ్మకు జ్వరమేమిటి? ఆ జ్వరం తనకన్నా రాకపోయిందే? తనలాటి వాళ్ళు జ్వరం వస్తే భరించగలరు కానీ, పిచ్చమ్మ లాటి పసివాళ్ళకు జ్వరాలు రాకూడదు. వాళ్ళు ఆ బాధని ఎలా భరించగలరు?

పక్క బజారులోని ఆచార్లుగారింటికి వెళ్ళాడు.

"అయ్యగారూ!" అని పిలిచాడు బయటినుంచే.

ఆచార్లుగారు బయటికి రాగానే పిచ్చమ్మకు జ్వరం వచ్చిందని చెప్పాడు కోటిగాడు గాభరాగా.

"జ్వరానికే అంత గాభరా ఏమిటోయ్! మందిస్తాను. తీసుకెళ్ళు. మరి మందుకు పావలా తెచ్చావా?" అన్నాడాయన.

ఆయన ఒకసారి మందిస్తే పావలా తీసుకుంటాడు. ఆ దరిదాపుల్లో అంత తక్కువ డబ్బుకు పలకరించి మందిచ్చేది ఆయన ఒక్కడే. అందుకే కూలిజనం, మరీ బీదవాళ్ళు అందరూ ఆయన్ని దేవుడిలా చూస్తారు.

కోటిగాడు పావలా ఇచ్చి, మందు తీసుకు వెళ్ళాడు.

పిచ్చమ్మ ఆ రోజు మందు వేసుకుని పడుకుంది.

కోటిగాడు నిద్రపోకుండా పక్కనే కూర్చున్నాడు ఆ రాత్రల్లా.

ఆ రాత్రే కాదు, అలా పది రాత్రులు నిద్రాహారాలు లేకుండా పిచ్చమ్మనే అంటి పెట్టుకుని కూర్చున్నాడు.

జ్వరం ఏమాత్రం తగ్గలేదు సరికదా ఎక్కువయింది. అంతేకాదు, పిచ్చమ్మకు విపరీతమైన కడుపు నొప్పి, మనిషి బాధతో మెలికలు తిరిగిపోవటం . . . కోటిగాడు చూడలేకపోయాడు.

ఆచారిగారి పావలా మందు పని చేయటం లేదని తెలుసుకున్న తరవాత వేరే డాక్టరుకు పిచ్చమ్మను చూపించాడు. తన దగ్గర ఉన్న సామాను కూడా అమ్మి మందు ఇప్పించాడు కాని, తగ్గలేదు సరికదా ఎక్కువయింది. పెద్ద ఆసుపత్రిలో చేర్పించి సీసా మందు ఎక్కించాలన్నాడు డాక్టరు. అలా అయితేనేకాని తగ్గదన్నాడు.

పెద్ద ఆసుపత్రి అంటే ధర్మాసుపత్రి.

అక్కడ డబ్బులిచ్చిన వాళ్ళకు ధర్మంగా వైద్యం చేస్తారు. డబ్బులివ్వని వాళ్ళకు ధర్మాలు లేవు.

అందుకని కోటిగాడు పెద్ద ఆసుపత్రి ఛాయలకే వెళ్ళలేకపోయాడు.

కనపడ్డ ప్రతి డాక్టర్ కాళ్ళూ పట్టుకున్నాడు.

వస్తా, కాళ్ళు పట్టుకునే, బదులు, ఇంకెవడి కాళ్ళో పట్టుకుని మా ఫీజు తెచ్చి ఇస్తే వస్తామన్నారు వాళ్ళు.

కనపడ్డ ప్రతివాడి కాళ్ళూ పట్టుకుని బతిమిలాడాడు.

డబ్బు ఉన్నవాడికి ఎవరయినా డబ్బు ఇస్తారు కానీ, ఈ లోకంలో డబ్బులేని వాడికి డబ్బు ఇచ్చే దెవరు?

## సత్యం మందపాటి

కోటిగాడికి కర్తవ్యం తోచలేదు.

అనుభవం మాత్రం వచ్చింది.

మనుషుల్లో అందరిలోనూ మానవత్వం ఉంటుందని అనుకోవటం పొరపాటని తెలుసుకున్నాడు.

పదవ రోజు కూడా మందు ఇప్పించటానికి డబ్బు అప్పు దొరకక ఇంటికి చేరాడు కోటిగాడు.

అతనికీ పది రోజుల నుంచీ నిద్రాహారాలు లేకపోవటంవల్ల మనిషి బాగా నీరసించిపోయాడు. కళ్ళు తిరిగినట్టయి నెమ్మదిగా మంచం మీద కూర్చున్నాడు. కళ్ళు మూసుకున్నాడు.

పిచ్చమ్మ దీనంగా — "అయ్యా! మందు ఇప్పించవా?" అని అడుగుతున్నట్టయింది.

> **మేధస్సు**
>
> మనిషి మేధస్సును పరిపాలిస్తున్నది రెండే అంశాలు. ఒకటి మంచి, రెండు చెడు. మంచికోసం ప్రాకులాడడం, చెడును చూచి భయపడడం — మేధ లక్షణం.
>
> —జాన్సన్

చటుక్కున కళ్ళు తెరిచాడు.

ఎదురుగా పిచ్చమ్మ పడుకుని ఉంది. ఆమె కళ్ళు మూసుకుని ఉన్నాయి. మూసుకుపోయాయి అంటే బాగుంటుందేమో? ముఖం అంతా పీక్కుపోయి ఉంది. ఆమె శరీరం పూర్తిగా ఎండిపోయిన కట్టెలా ఉంది.

కోటిగాడికి గుండె తరుక్కుపోయింది.

నెమ్మదిగా "పిచ్చమ్మా" అని పిలిచాడు.

ఆమె పలకలేదు.

ఆమె నుదుటి మీద చేయి వేశాడు. మళ్ళీ నెమ్మదిగా పిలిచాడు. ఆమెలో చలనం లేదు.

కోటిగాడు కంగారు పడ్డాడు. గాభరాగా చూశాడు.

ఆమె గుండెలు ఎగిసి పడుతున్నాయి. శ్వాస ఉందన్న మాట.

కోటిగాడికి ధైర్యమే వచ్చిందో, భయమే వేసిందో కాని ఒక్కసారిగా భోరుమని ఏడ్చాడు.

వెక్కి వెక్కి ఏడ్చాడు.

"నన్నొదిలి వెళ్ళకు, పిచ్చమ్మా" అని అరిచాడు.

"నువ్వు పోయేట్టుంటే ఇద్దరం కలిసే వెడదాం, పిచ్చమ్మా" అని విలపించాడు.

అలా ఎంతసేపో ఏడుస్తూనే ఉన్నాడు.

ఇక ఏడవటానికికూడా శక్తి లేక ఏడవటం మానేశాడు.

కళ్ళలో నీళ్ళుకూడా ఇంకిపోయాయి కాబోలు, బయటకు రావటం మానేశాయి.

చీకటి పడటం వల్ల ఏమీ కనబడటం లేదు.

లేచి వెళ్ళి లాంతరు వెలిగించాడు.

కడుపులో ఆకలి అవురావురుమంటున్నది.

హృదయంలో బాధ రంపపు కోత కోస్తున్నది.

కుండలో నీళ్ళు కడుపు నిండా తాగాడు.

మళ్ళీ వచ్చి మంచం మీద కూర్చున్నాడు.

పిచ్చమ్మ వేపు చూశాడు.

ఇంకా కళ్ళు మూసుకునే ఉంది.

అదే నయమేమో?

తెరలు తెరలుగా వచ్చే కడుపులోని నెప్పికి ఆమె మెలికలు తిరిగిపోతూ, మృత్యుద్వారం ముందు కొట్టుమిట్టాడే కన్నా అలిసిపోయి, ఓపిక లేక, ఆదమరిచి స్పృహ లేకుండా అలా పడుకోవటమే మంచిదేమో?

పిచ్చమ్మకు అసలు నయమవుతుందా? అదే కోటిగాడి మనసులో కోటి గొంతుల ఆవేదన.

పిచ్చమ్మ తన ప్రాణం.

భార్యపోయిన తరవాత మరీ దగ్గరయి తన తోడే, తన ప్రాణం కన్నా మిన్నగా, కంటిలో పాపగా చూసుకున్న పిచ్చమ్మ. తన కష్టాల్నీ, బాధల్నీ అతి చిన్న వయసు నుంచే పంచుకుంటున్న పసిపిల్ల.

పిచ్చమ్మ తనకు దక్కాలంటే మార్గం ఏమిటి?

కోటిగాడి హృదయం అలిసిపోయింది.

అలాగే మంచం మీద పిచ్చమ్మ పక్కనే నడుం వాల్చాడు.

ఆ మగతలోనే అదో ఆలోచన.

తను గబగబా నడుస్తున్నాడు, భుజాన పిచ్చమ్మను వేసుకుని. ఆ పెద్ద భవనం ముందు ఆగాడు.

ఒక క్షణం ఆలోచించి, చటుక్కున లోపలకు వెళ్ళాడు.

డాక్టరు ఇతన్ని చూడగానే ముఖం చిట్లించుకున్నాడు.

'మళ్ళీ వచ్చావా!' అన్నాడు.

'అవును' అన్నాడు కోటిగాడు, పిచ్చమ్మను ఆ ప్రైవేటు హాస్పిటల్ బెడ్‌మీద పడుకోబెడుతూ.

'డబ్బు తెచ్చావా!' అడిగా డాయన.

'లేదు!'

'మరి?' డాక్టరు భృకుటి ముడిచాడు.

'ముందు మందివ్వండి. నాపిచ్చమ్మను బతికించండి.'

డాక్టరుకి కోపం వచ్చింది.

'యూ ఫూల్!' చేయి బారుగా జాపి 'గెటౌట్' అన్నాడు.

కోటిగాడు ఆయన కాళ్ళు పట్టుకుని బతిమిలాడుతున్నాడు.

'ఎన్నిసార్లు చెప్పాలి?' విసుక్కున్నాడు.

ఆయన కాళ్ళు విదిలించుకుని కోటిగాణ్ణి తోసేశాడు.

'బయటకు పోతావా, గెంటించనా?' అరిచాడు.

కోటిగాడి ముఖం ఎర్రబడింది.

మనిషి ఒక్కసారిగా ఊగిపోయాడు.

గబగబా ముందుకు వెళ్ళి డాక్టరు పీక పట్టుకున్నాడు. గట్టిగా పట్టుకున్నాడు. మరీ గట్టిగా పట్టుకున్నాడు.

'మందివ్వవా — నా పిచ్చమ్మకు

# తెలుగు తల్లికి కవితాభిషేకం

ఎల్లోరా

ఒకనాడు నిఖిల జగతి
నివాళు లందుకున్న జాతి మనది!
దానికి నీతి పునాది
దానికి ఉగాది ఆది!
అదే ఆంధ్ర సాహితీ భారతి
రమణీయార్థాల
పదబంధ పారిజాతాల
సుగంధ పరిమళ జీవనాడి!
మన జాతి చరిత్ర అది!
అది ప్రగతికి పునాది!
ఒకనాడు నిఖిల జగతి
నివాళు లందుకున్న జాతి మనది!

* *

నా జాతి చరిత్ర
విరచిస్తాను సువర్ణాక్షరాలతో!
నా జాతి కథను వినిపిస్తాను
సప్త స్వర రస మధుర
మంజుల గానంతో!
గత వైభవ సాహితీ సముచ్చయాల
తోరణాల పందిళ్ళ నీడల్లో
గత వైభవ భాషాశేముషీ
కీర్తిపతాకాల రెపరెపలలో
నా జాతి జనులు ఆవిష్కరించి
అందలాలు ఎక్కించి
అంబారీలు ఊరేగించి
సన్మానాలు అందుకున్న
నా భాష తీయదనాన్ని
ఇంపుసొంపుల సుగంధ పరిమళాన్ని
మరోసారి వినిపిస్తాను!
మనసుల్లో ఆవిష్కరిస్తాను.

* * *

ప్రేమానురాగాల మంత్రాలతో
ప్రారంభం అయిన మహేంద్ర
ఉగాది ఆశయాల ఆశలను
నిజం చేసి పండించడానికి
ప్రతిజ్ఞ చేయాలి నేడు!
అది నిలుపుకోవాలి
మరో వెయ్యేళ్ళు!!

ఆకలిని తరిమేసి
చీకటిని దునిమేసి
అనుమానాల అసంతృప్తులకు
సమాధి కట్టి చరమగీతం పాడడానికి
నా తరానికి ఈ తరానికి
విరచిస్తా కొత్త కవిత!
సృష్టిస్తా స్వర్ణచరిత! !
తెలుగు అక్షరాల హృదయాల
అమృతభావనలకు చిహ్నంగా
వెన్నెల నృత్యం చేయిస్తా!
వెలుగును మీటి పాడిస్తా! !

* * *

అన్నదమ్ముల ప్రేమానురాగాల
తీయందనాల వృత్తాంతాలతో
భాగ్యనగరాన్ని — మహేంద్రాన్ని
నవ్వించండి
ఆ నవ్వుల జల్లుల హాయి కెరటాలలో
జాతిని తేలియాడించండి!
తెలుగు గుండెను ఉప్పొంగించండి!

* * *

ఆంధ్రభాషకు రాయల కాలంలో—
పండితరాయుని కాలంలో జరిగిన
సన్మాన సత్కారాలను తలచుకొని
తిరిగి తెలుగు భాషకు
పట్టాభిషేకం చేదాం — రండి! !
నా తెలుగు అక్షరాలు పంచాక్షరిలా
వెలుగులా అన్ని మూలలా
పలకరించాలనీ
విరచిస్తాను కొత్త పాట!
అందరికీ నవోత్సాహం పంచేందుకు
అందరికీ ఈ ఉగాది చైత్రం
నవ ఉగాదికి పునాది అయ్యేందుకు! !
ఆవిష్కరిస్తాను కొత్త బాట!
అది నా జనం ప్రగతి
ప్రస్థానం సాగించేందుకు
కావాలి బంగారుబాట!

* * *

రైతురాజుల, కూలిసోదరుల
ఘర్మజలానికి ఖరీదు కట్టే
పరికంకుల నవ్వులకు
హారతులు పడతాను!
తెలుగు వాడల పల్లెపడుచుల జడల్లో
మల్లెల దరహాసాలకు
బంతిపూల పొన్నులు వేస్తాను!
సంక్రాంతి సంబరాల అంబరాన్ని
అందుకొనే ప్రభలలా
జీవితాలను కొత్తగా మలుచుకొని
ఎత్తుగా ఎదగాలని ఆశిస్తా!
తెలుగు దేశంలో క్రాంతిపూలు
వికసించే తరుణంలో
శాంతిశంఖాలు పూరిస్తాను!
విజయఘంటలు మ్రోగిస్తాను!

* * *

సమైక్యంగా ప్రగతి పథంలో
ప్రస్థానం సాగించాలని
నా జాతి నవ్యజగతి నిర్మాణానికి
మహోదయ శిల్పి కావాలని
అందుకు సత్యం శివం సుందరాలతో
ముందుకు — మునుముందుకు
సాగిపోవాలని ఆశిస్తూ
అక్షరాక్షతలు జల్లుతున్నాను!
సాహితీ ప్రవచనం చేస్తున్నాను! !
నా తెలుగుతల్లికి
మంగళారతులుగా
కవితామంజీర ధ్వనులతో
కవితాగానం చేస్తున్నాను! ! ★

[ప్రపంచ తెలుగు మహాసభల కవిసమ్మేళనంలో చదివిన స్వీయ కవిత ]

మందివ్వవా?' పిచ్చిగా అరిచాడు కోటిగాడు.

డాక్టరు విలవిల లాడాడు.

పోలీసులు వచ్చారు. కోటిగాణ్ణి అరెస్టు చేశారు.

'డాక్టరుని చంపినందుకు నీకు ఉరిశిక్ష' అన్నది న్యాయస్థానం.

'వీల్లేదు.' పెద్దగా అరిచాడు కోటిగాడు.

'నువ్వు చెప్పు, పిచ్చమ్మా, డాక్టరుగారిని నే కావాలని చంపేనా?'

పిచ్చమ్మ పలకలేదు.

ఆమెకు నిజం చెప్పటం ఇష్టంలేక ఈ లోకం నుంచి వెళ్ళిపోయింది.

ఎవరో ఆమె మీద పూర్తిగా దుప్పటి కప్పేశారు.

'పిచ్చమ్మా!' పెద్దగా అరిచాడు కోటిగాడు.

చటుక్కున లేచాడు.

అతని ఆలాపన ఆగిపోయింది.

కల కరిగిపోయింది.

భయం భయంగా చూశాడు.

పిచ్చమ్మ గుండెలు కదులుతున్నాయి.

పిచ్చమ్మ నిజంగా చనిపోలే దన్నమాట.

తనకు ఉరిశిక్ష వేయలేదన్నమాట.

'పీడ కల' అనుకుని మళ్ళీ పడుకున్నాడు.

పిచ్చమ్మ మీద చేయి వేసి ఆమెకు దగ్గరగా పడుకున్నాడు.

లాభం లేదు. తను పిచ్చమ్మకు నయం కావాలంటే ఏదో చేయాలి.

ఆమె అలా బాధ పడుతుంటే తా నిక చూడలేడు.

త్వరగా ఏదో చేసి, పిచ్చమ్మను దక్కించుకోవాలి. కాని, ఏం చేయాలి?

ఏం చేయాలి?

అతని మనసులో అంతా కంగారుగా ఉంది.

అలా ఆలోచిస్తూనే ఉన్నాడు.

ఎన్నో రకాల ఆలోచనలు వచ్చినాయి.

కొన్ని నిర్ణయాలుకూడా చేసుకున్నాడు.

అలిసిపోయి ఆదమరిచి నిదుర పోయాడు.

హఠాత్తుగా మెలకువ వచ్చింది.

చటుక్కున లేచాడు.

సూర్యుడు కళ్ళలో పొడుస్తున్నాడు.

అంటే, బాగా తెల్లవారిందన్న మాట.

అప్పుడే చూశాడు. పిచ్చమ్మ మంచం మీద లేదు.

కింద పడి ఉంది.

మళ్ళీ ఆ మాయదారి కడుపునొప్పి వచ్చింది కాబోలు, మెలికలు తిరిగి పోతున్నది.

బాధగా అరవటానికికూడా సత్తువ లేక, నీరసంగా నోరు తెరిచి మళ్ళీ మూసుకుంటున్నది.

ఎంత ప్రయత్నం చేసినా నోట మాట రావటం లేదు.

"పిచ్చమ్మా, పిచ్చమ్మా!" అంటూ కోటిగాడు ఆమెను లేవదీసి మళ్ళీ మంచం మీద పడుకోబెట్టాడు.

అయినా, ఆమె అలా బాధ పడుతూనే ఉంది.

తను ఆ సమయంలో పిలిచినా ఏ డాక్టరూ రాడు. అలా ధోజా జరుగుతున్నదే.

అందుకే బయటకు పరుగెత్తలేదు కోటిగాడు.

అందుకే నించుని పిచ్చమ్మను చూస్తున్నాడు.

ఆమె బాధ క్షణ క్షణానికీ పెరుగుతున్నదే తప్ప తగ్గటం లేదు.

ఏదో నిశ్చయానికి వచ్చినట్లు తల పంకించా డతను.

గుండె నిబ్బరం చేసుకున్నాడు.

తెల్లవారినా ఇంకా వెలుగుతున్న లాంతరు ఆర్పేశాడు.

లాంతరులోని కిరసనాయిలు తీసి మంచం మీద, పిచ్చమ్మ మీద పోశాడు. మిగిలింది తన బట్టల మీదా, శరీరం మీదా పోసుకున్నాడు. అగ్గిపెట్టె తీసుకువచ్చాడు.

తను వెళ్ళి పిచ్చమ్మ పక్కనే పడుకుని, ఆమెను హృదయానికి హత్తుకున్నాడు.

ఆమె నుదుటి మీద ముద్దు పెట్టుకున్నాడు.

అగ్గిపుల్ల వెలిగించబోయాడు.

"పిచ్చమ్మా!" బయటనుంచి పిలుపు వినబడింది.

ఒక క్షణం ఆగాడు.

"పిచ్చమ్మా!" అంటూ లోపలకు వచ్చాడు కృష్ణమూర్తి.

చటుక్కున లేచాడు కోటిగాడు.

"పిచ్చమ్మకు ఒంట్లో బాగాలేదుట?" తన ధోరణిలో మామూలుగా అడిగాడు. కృష్ణమూర్తి.

కోటిగాడు ఒక్కసారిగా కృష్ణమూర్తి కాళ్ళమీద పడి బావురుమన్నాడు.

తను పడ్డ కష్టాలూ, చివరకు తను చేసుకున్న నిర్ణయంకూడా వెక్కివెక్కి ఏడుస్తూనే చెప్పాడు.

కృష్ణమూర్తి నిర్ఘాంతపోయాడు.

అతను కోటిగాడి హృదయం లోని బాధను పూర్తిగా అర్థం చేసుకున్నాడు.

అప్పటి కప్పుడు టాక్సీ పిలుచుకు వచ్చి, పిచ్చమ్మను ఒక ప్రైవేటు హాస్పిటల్‌కు తీసుకువెళ్ళాడు.

డాక్టరు చేత పరీక్ష చేయించాడు.

ఎంత ఖర్చయినా సరే ముందు పిచ్చమ్మకు ప్రాణం పోయమన్నాడు.

పిచ్చమ్మను ప్రత్యేకమైన గదిలో మంచం మీద పడుకోబెట్టి డాక్టరు పరీక్ష చేస్తున్నాడు.

కోటిగాడి హృదయం అమితమైన ఆ కృతజ్ఞతాభావాన్ని తనలో దాచుకో లేకపోతున్నది. వాడు మాటిమాటికీ కృష్ణమూర్తిని చూసి నమస్కారాలు చేస్తూనే ఉన్నాడు. అతని కళ్ళలో నీళ్ళు అలా అలా కృష్ణమూర్తి మీద వినలేని భావాన్ని, మాటలకు అతీతమైన భావాల్ని కురిపిస్తూ, ఎండిపోయిన ముఖం మీద నుంచి కిందకు కారుతున్నాయి. అతని కళ్ళకు కృష్ణమూర్తి ఎన్నో మానవత్వపు శిఖరాల మీద మరీ ఎత్తుగా కనబడుతున్నాడు. దేవుడు అంటే నిర్వచనం అప్పుడే నిజంగా తెలిసింది కోటిగాడికి.

కృష్ణమూర్తి మాత్రం గాభరా పడుతున్నాడు. ఎవరూ లేని ఈ ఊళ్ళో ఆప్తురాలుగా, తనస్వంతంకన్నాస్వంతంగా చూసుకుంది పిచ్చమ్మ. పన్నెండు సంవత్సరాల పసిడి ప్రాయంలోనే చెప్పలేని ఆప్యాయతను, అనురాగాన్ని పంచి ఇచ్చింది. తను ఎవరు? ఆమె ఎవరు? తను ఇచ్చే చాలీ చాలని డబ్బు కోసం ఆమె తన కోసం అంత కష్టపడవలసిన అవసరం ఏది? అంటే పిచ్చమ్మకూ, తనకూ మధ్య చెప్పలేని అనిర్వచనీయమైన అనుబంధం ఏదో ఉందన్న మాట.

అదేనేమో మనిషికీ, మనిషికీ మధ్య ఉండే అనుబంధం! మనిషిని మనిషిగా చూసే మానవత్వం.

కోటిగాడు డాక్టరు కృష్ణమూర్తితో ఏదో చెబుతుంటే అర్థం కాక చూస్తున్నాడు.

కృష్ణమూర్తి డాక్టరుకు కొన్ని నోట్లందించాడు.

కోటిగాడికి అర్థం అయిందల్లా ఒక్కటే.

పిచ్చమ్మకు సీసా మందు చేతిలోని నరం ద్వారా ఎక్కించాలి. కనీసం మూడు నాలుగు సీసాలు ఎక్కిస్తే కానీ, మనిషి తేరుకోదు.

కోటిగాడిలో గాభరా చూసి విషయం మార్చటానికి అన్నాడు కృష్ణమూర్తి:

"నేను హఠాత్తుగా ఇంటికి వెళ్ళటం వల్ల పిచ్చమ్మకు మందులు ఇప్పించ లేకపోయాం. మా అమ్మగారికి తగ్గే దాకా ఉండి వచ్చేసరికి, నాకు బాగా ఆలస్యం అయింది. అయినా, ఫరవాలేదన్నాడులే డాక్టరు. మనిషి బాగా నీరసంగా ఉంది. గ్లూకోజ్ బాటిల్స్ ఎక్కిస్తే మనిషి తేరుకుంటుందన్నాడు. కడుపులో ఏవో అల్సర్సు ఉన్నాయట. ఇంజక్షన్లు చేశాడు. గాభరా పడేందుకు ఏమీ లేదు!"

కోటిగాడు అన్నీ విని కళ్ళనీళ్ళు తుడుచుకున్నాడు. అంతకన్నా అతను మాత్రం ఏం చేయగలడు?

పిచ్చమ్మకు మోచేతి దగ్గర నరంలో సూది గుచ్చి, సీసా మందు ట్యూబ్ ద్వారా తగిలించాడు డాక్టరు. ఒక ఇనుప స్టాండ్‌కి సీసాను తల క్రిందులుగా వేలాడ గట్టాడు. సీసాలో మందు నెమ్మదిగా గొట్టం ద్వారా పిచ్చమ్మ శరీరంలోకి ఎక్కుతున్నది. కృష్ణమూర్తి పిచ్చమ్మ చేతి దగ్గర సూది గుచ్చిన చోట కదలకుండా పట్టుకుని కూర్చున్నాడు.

కోటిగాడు నేల మీద కూర్చుని, అలాగే చూస్తున్నాడు.

మందు మెల్లగా ఎక్కుతున్నది.

"నేను పట్టుకుంటాను. మీరు కాఫీ తాగి రండి, సారూ" అన్నాడు కోటిగాడు.

కృష్ణమూర్తికూడా అలసిపోయి ఉండటం వల్ల, కోటిగాడికి ఎలా పట్టుకోవాలో చూపించి, తను ఎదురుగా ఉన్న హోటలుకి వెళ్ళాడు.

కాఫీ తాగుతూ పేపరు చదువుతున్న కృష్ణమూర్తి ఒక వార్త దగ్గిర ఆగిపోయాడు. భృకుటి ముడిచాడు.

అతనికి చటుక్కున ఏదో స్ఫురించింది. గబగబా హాస్పిటల్ రూములోకి అడుగు పెట్టాడు.


కోటిగాడు జాగ్రత్తగా కూర్చుని ఉన్నాడు.

'ఛా! అలా అయి ఉండదు' అనుకుంటూనే ముందుకు వెళ్ళాడు కృష్ణమూర్తి.

పిచ్చమ్మను చూడగానే ఏదో అనుమానం వచ్చిం దతనికి. పరుగెత్తుకు వెళ్ళి నాడి చూశాడు. ఆగిపోయి ఉంది.

కృష్ణమూర్తి పిలవగానే వచ్చిన డాక్టరు పిచ్చమ్మ చనిపోయిందని నిర్ధారణ చేశాడు. తరవాత పిచ్చమ్మకు ఇచ్చిన గ్లూకోజ్, సెలైన్ కల్తీవని బయట పడడం, అందువల్లే ఆమె ప్రాణం పోయిందని విచారణలో తేలడం, ఆ మందులు తయారు చేసిన కంపెనీ వాళ్ళను పట్టుకుంటామని మంత్రిగారు మాట ఇవ్వడం కోటిగాడి హృదయ వ్యథను మాత్రం తీర్చలేవు.

"మంచివాళ్ళకు మంచి చేద్దామనుకున్నా ఈ సమాజంలో చేయలేక పోయాను" అని బాధపడ్డాడు మానవత్వం ఉన్న మంచి మనిషి కృష్ణమూర్తి. ☆



బొమ్మలు
చిత్రం— ఎస్. జె. నరసింహారెడ్డి
(సికిందరాబాదు)